# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 30 | జూన్ | 2023 | పేజీలు : 7




## ఘనంగా బక్రీద్ పండుగ

**గొల్లగూడెంలో ఈద్గాలో ముస్లింలతో పువ్వాడ ప్రార్థనలు**

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ, రేగా కాంతారావు**



**ఖమ్మం, జూన్ 29(మనం బ్యూరో) :** పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం గోల్లగుడెం ఈద్గా లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి పువ్వాడ పాల్గొని వారితో పాటు నమాజ్ ఆచరించారు. ఈ సందర్భంగా వారికి ఆత్మీయ ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని అభిలషించారు. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. బక్రీద్ పుణ్యఫలంతో రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమైన ప్రజలు నేడు వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

## పొంగులేటిపై సర్వత్రా చర్చ

**–రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కు అవుతాడా..?**

**– ఎంతమందికి సీట్లు ఇప్పించుకుంటాడు...**

**–చేసిన శపథం నెరవేర్చుకుంటాడా...?**

**–ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగులేటి వ్యూహంపై చర్చోప చర్చలు**



**ఖమ్మం, జూన్ 29(మనం బ్యూరో) :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుసరించనున్న రాజకీయ చతురత, వ్యూహాలపై సర్వత్రా జరుగుతోంది. తన అనుచరులలో ఎంతమంది సీట్లు ఇప్పించుకుంటాడు, ఎంతమందిని గెలిపించుకుంటాడు...బిఆర్ఎస్ ఎంఎల్ఏలను అసెంబ్లీ గేటును తాకనివ్వబోనని చేసిన శపథం నెరవేర్చుకుంటాడా...అసలు ఆయన ఎక్కడ నుండి పోటీ చేస్తాడు...రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కు కాబోతున్నాడా....తదితర విషయాలపై ఒక్కటే చర్చ జరుగుతోంది. ముగ్గురు, నలుగురు కూడిన చోట ఇదే చర్చ. ఖమ్మంలో పోటీ చేస్తాడా లేదా అనేది అందరినీ సందేహిస్తున్న ప్రశ్న.

నాలుగేళ్ల ఏ పదవీ లేకున్నా నిత్యం ప్రజల్లో ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎట్టకేలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా జరిగే సభకు భారీ 6లో..



## పోడుపట్టాల పంపిణీకి సర్వం సిద్ధం

**– హాజరుకానున్న మంత్రులు హారీష్‌రావు, పువ్వాడ అజయ్**

**– నేడు 2500 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ**

**– జిల్లాలో 50 వేల 595 మందికి పోడుపట్టాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు పట్టాలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం పాల్వంచ మండలంలోని సుగుణా గార్డెన్స్ లో ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 30వ తేదీన పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజక వర్గానికి 500 చొప్పున మొత్తం 2500 మంది లబ్ధిదారులకు శుక్రవారం పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా మొత్తం మీద 50 వేల 595 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ 6లో..

## పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రెడీ

**దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పాలకులు రావాలి**

**సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క సవాల్**

**కూసుమంచిలో పాదయాత్ర**

**2న ఖమ్మం బహిరంగ సభకు తరలిరావాలని పిలుపు**

వివరాలు మెయిన్‌లో..

## సాయిచంద్ మృతికి బిఆర్ఎస్ యువజన విభాగం దిగ్భ్రాంతి



**అశ్వారావుపేట రూరల్, జూన్ 29( మనం న్యూస్):** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. సాయిచంద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతున్ని ప్రార్థించారు

## పురోగతిలో బూర్గంపాడ్ ప్రభుత్వ ఆసుపత్రి

### వైద్య సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్



**బూర్గంపహాడ్, జూన్ 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగవడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి సేవలు, ఇన్ పేషన్స్ సేవలు, ఎన్సిడి క్లినిక్ సేవలు గణనీయంగా పెరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రోజుకు 30 నుంచి 40 ఉన్న ఓపి నేడు 170 నుంచి 200 కాగా, ఇన్ పేషంట్ లు రోజుకి మూడు నుండి 25 మంది కి చేరడం ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. మరింత నిబద్ధతతో పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన కోరారు. వైద్యుల అభ్యర్థన మేరకు ఆపరేషన్ థియేటర్, అదనపు పడకలు, మార్చురీ రెన్యూవేషన్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుమారు రెండు కోట్ల 70 లక్షలతో కొత్త భవంతి నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో నిధులు మంజూరు కాగా టెండర్ దశలో ఉన్నాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవిబాబు తెలిపారు. కలెక్టర్ ని కలిసిన వారిలో బూర్గంపాడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, అనిత,హెడ్ నర్స్ శోభ, ఫార్మసిస్ట్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ హరి, శివ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలిసిన తాటి



**దమ్మపేట, జూన్ 29(మనం న్యూస్) :** అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హైదరాబాద్ లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కార్యకర్తల తో కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో చంద్రుగొండ జడ్పీటీసీ కొనకళ్ల వెంకట్ రెడ్డి , సుంకవల్లి వీరభద్రరావు ,పెటేటి నరసింహారావు , తాండ్ర బుచ్చిబాబు , సత్యనారాయణ చౌదరి నల్లమోతు రమణ ,చెరుకూరి రవి మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం ,అత్తులూరి వెంకట రామారావు ,జల్లిపల్లి కిషోర్ ,పద్దం వినోద్ అంతటి రామకృష్ణ ,బొర్రా సురేష్ ,ఇనపనూరి రాంబాబు ,చెల్లా రమేష్ గారు, మనోహర్ ,గాదెగోని జగదీష్ , తదితరులు పాల్గొన్నారు....

## శివసేన పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ గా చిలుకూరి శ్రీనివాసరెడ్డి....



**అన్నపురెడ్డిపల్లి జూన్ 29 (మనం న్యూస్ ):** శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింగారు శివాజీ ఆధ్వర్యంలో మంగళవారం శివసేన పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ గా చిలుకూరి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి శివసేన పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ గా నియమించినందుకు శివసేన పార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులకు రుణపడి ఉంటాను అని, రానున్న ఎన్నికల్లో శివసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలం అవుతామని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడంలో విఫలమైందని, శివసేన పార్టీ ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

### ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలి: మచ్చా వెంకటేశ్వర్లు



**భద్రాచలం ,జూన్ 29( మనం న్యూస్ ) :** ప్రజా పోరాటాల రథసారథి సిపిఎం గెలుపుతోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. 'పార్టీ నిర్మాణం-కర్తవ్యాలు' పాఠ్యాంశమును పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు బోధించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచి పరిష్కరించే దాంట్లో ప్రజా ప్రతినిధులు చొరవ చూపటం లేదని అన్నారు. సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పై ప్రజలను సమీకరించి ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అమరవీరులు నిర్మించిన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి పార్టీ సభ్యునిపై ఉన్నదని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు విశ్వాసంతో పని చేయాలని అన్నారు. పార్టీ నిర్మాణం, విస్తరణ పై నాయకులు కార్యకర్తలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. చివరగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి ప్రసంగించి ముగించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి లక్ష్మి, యు జ్యోతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, లక్ష్మణ్, భూపేంద్ర, ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం బోడ గుట్ట వద్ద ఈద్గాలో బక్రీద్ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, అల్లా దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో విరజిల్లాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు,నాయకులు, కార్యకర్తలు, ఈద్గా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్

### – సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనంప్రతినిధి):** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం పట్టణ పరిధిలోని బొడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు నయిమ్ ఖురేషి, ఇర్ఫాన్, రజాక్, ముక్తియార్, జాహెద్, షాబుద్దీన్, షకీల్ నాయకులు వై.శ్రీనివారెడ్డి, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతిరూపం బక్రీద్

### – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం బొడగుట్ట ఈద్గాలో బక్రీద్ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ, త్యాగానికి ప్రతిరూపమే బక్రీద్ పర్వదినమని ఎడవల్లి తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ నాయకులు అక్బర్,చుంచుపల్లి మండల మైనార్టీ నాయకులు పక్రొద్దిన్,కాంగ్రెస్ నాయకులు ఫైజుద్దిన్,కొండం వెంకన్న గౌడ్,స్టీఫెన్ లాజరస్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

**పినపాక, జూన్ 29(మనం న్యూస్ ) :** మండలంలోని ఈ బయ్యారం గ్రామంలో గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి(శ్రీకృష్ణ) ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం తొలి ఏకాదశి సందర్భంగా మహిళల జ్యోతుల ప్రదర్శన తో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటేశ్వర్లు ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు హాజరయ్యారు.ప్రధాన ఆలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. దర్శనం కోసం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు అభిషేకాలతో ఆలయాల ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోతున్నాయి.



# ఇల్లందు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం

**ఇల్లందు, జూన్ 29(మనం న్యూస్):** ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ వివరించారు. జూన్-2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.15 లక్షల టన్నులకు గాను 2.52లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 117 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.35 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.29 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.12లక్షల టన్నులు మొత్తం 2.76లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జూన్ నెలలో 37 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. వీటితోపాటు సింగరేణి యాజమాన్యం ప్రతి నెల సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో నిర్వహించే కార్యక్రమాలను డివైజియం జీవి మోహన్ రావు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వివిధ గనులు విభాగాలలో తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి కార్యాలయ ఆవరణంలో జండా ఎగరవేశారు. వీటితోపాటు




ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతాల యువకులకు భూ నిర్వాసితుల ఉద్యోగులకు మాజీ ఉద్యోగుల పిల్లలకు ఓసి విస్తరణ ప్రభావిత గ్రామాలైన యువకులకు హెవీ మోటార్ డ్రైవింగ్ వాల్వో డంపు ట్రక్ ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ శిక్షణలో లాడ్జింగ్ బార్డింగ్ యాజమాన్యం భరిస్తుందని వారు వివరించారు,ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు,ఏ.జి.ఎం(ఐ.ఇ.డి)యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డివైపిఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయండి

## – జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనం ప్రతినిధి):** మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, జినుగు. మరియన్న రైతులకు సూచించారు. సీజన్ మొదలవుతున్న దృష్ట్యా, ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ, డెంగీ, కరోనా, పలు వైరస్ ల వలన కలిగే అనారోగ్య లక్షణాలు నుండి సంరక్షణకు, రోగ నిరోధక శక్తి పెరగాలంటే డ్రాగన్ ఫ్రూట్, జామ, నిమ్మ, అవకాడో, పైన్ ఆపిల్, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, అంతర పంటలుగా పలు ఆకు కూరలు, బీర, సొర, కాకర, చిక్కుడు, టమాట, పచ్చి మిర్చి లాంటి వాటినీ సాగు చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం ద్వారా పలు పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు ఉన్నాయని, ఆయిల్ పాంతోటలు సాగు చేసి అన్ని రకాల పంటలతో పాటు అంతర పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు

**పినపాక, జూన్ 29(మనం న్యూస్ ) :** మండల వ్యాపంగా ఈద్-అల్-అదా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను నిర్వహించారు. పండుగ సందర్భంగా జానంపేట, పినపాక, ఈ.బయ్యారం ఈద్గాలు, మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా తాము బక్రీద్ పర్వ దినాన్ని జరుపుకుంటున్నామని ముస్లీం సోదరులు తెలిపారు. ముస్లీం సోదరుల సామూహిక ప్రార్థనలతో అన్ని ఈద్గాలు, మసీదులు కిటకిటలాడుతున్నాయిరంజాన్ లాగా బక్రీద్ పండుగను కూడా ఖుద్బా అనే ధార్మిక ప్రసంగంతో ప్రారంభించారు. సామూహిక ప్రార్థనల తర్వాత ఖుర్బానీ పేరిట జంతువులను బలిచ్చారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్తారు. ఇక బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు.

# పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలి

## సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్- ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటీ నేత యాకన్న

**ఇల్లందు జూన్ 29 (మనం న్యూస్):** పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు ప్రకటించాడని, కొత్తగూడెంలో కుర్చీవేసుకుని పోడుభూమి సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికి గద్దెనెక్కినంక మొండి చేయి చూపించాడనీ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నార్త్-ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ నాయకులు యాకన్న విమర్శించారు. ఇల్లందు మండలం లచ్చగూడెం పంచాయితీ పరిధిలో గురువారం కొమ్ముగూడెం గ్రామంలో రైతు కూలీలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టును రోల్లపాడు చెరువులోకి మళ్లించి ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు నీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమస్యల సాధనకై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈనెల 26 నుండి నిరసన కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా కోరారు.జూలై 8వ తారీఖున జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమానికి పోడు



సాగుదారులంతా కదలి రావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజర్పుల శంకర్, ధరావత్ బాలు, మాంజ్య, జర్పుల రమేష్, జర్పుల కిషన్, జర్పుల లక్ష్మి, సుశీల, గుగులోతు ప్రసాద్, ధారావత్ సునీత, జర్లపు విజయ తదితరులు పాల్గొన్నారు.

# సాయి చంద్ మరణం చాలా బాధాకరం.

## న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కమిటీ తీవ్రదిగ్భ్రాంతి

**ఇల్లందు జూన్ 29 (మనం న్యూస్):** ఇల్లందు మండలం కొమరారం గ్రామం లో గురువారం విప్లవ కళాకారుడు సాయి అకాల మరణం పై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు కామ్రేడ్ ఆవు నూరి మధు పాల్గొని మాట్లాడుతూ సాయి చంద్ చదువుకునే రోజుల్లోనే సమాజ మార్పు కోసం సాగిన అనేక పోరాటాలలో,ఉద్యమాలలో పాల్గొన్నాడని తెలిపారు. తాను విద్యార్థి ఉద్యమం లో ఉండగా సాయి చంద్ పిడిఎస్యు లో మంచి కళాకారుడిగా గుర్తింపు పొంది ఉన్నాడని తెలిపాడు. విద్యార్థి దశలోనే ఉద్యమం లోనే ప్రేమించి ఆదర్శ వివాహం చేసుకోవడం అతని ఆదర్శ విలువలకి నిదర్శనమన్నారు. . అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, లలో తీసుకోవేల్ల డానికి తీవ్రంగా ప్రయత్నం చేశాడన్నారు. సాయి చంద్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొగ్గారపు వెంకన్న. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరరావు. పొడుగు నరసింహారావు. కొక్కు సారంగపాణి పాల్గొన్నారు.



# ఎం.ఎల్.ఎ బానోత్ హరిప్రియకు కొమరారం గ్రామస్తుల బహిరంగ లేఖ

**ఇల్లందు జూన్ 29 (మనం న్యూస్) :** కొమరారం గ్రామాన్ని మండలాన్ని ఏర్పాటు చేయాలని కొమరారం మండల సాధన కమిటీ జేఏసీ నాయకులు కామ్రేడ్ వి. మోతిలాల్ ఎంఎల్ఏ బాణోత్ హరిప్రియకు బహిరంగ లేఖ విడుదల చేశారు. కొన్ని సంవత్సరాల నుండి కొమరారం మండలం చేయాలనీ,ఏజెన్సీ గ్రామాల ప్రజా ప్రతినిధులు మీ ద్రుష్టి కి తీసుకొని వచ్చామని తెలిపారు. దీని కోసం పాదయాత్రలు, దీక్షలు, ఆందోళన చేసిన సంగతి కూడా మీకు తెలిసిందేనన్నారు. ప్రజల సౌకర్యం కోసం, ప్రజా పరిపాలన ప్రజలకు అందుబాటులోకి తీసుకోరావడం కోసం నూతన మండలాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, మీరు ఎం.ఎల్.ఎ గా అసెంబ్లీ లో కొమరారం మండలం గురించి మాట్లాడారని, ఇంతవరకూ మండలాన్ని చేయలేదని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చిన్న గ్రామాలని కలుపుతూ మండలం ఏర్పాటు గురించి ప్రకటన విడుదల చేశారని, కొమరారం మండలం గురించి ప్రకటన మాత్రం రాకపోవడం విచారకరమని తెలిపారు. ప్రజల కోసం దయవుంచి మండల ఏర్పాటుకు తగిన విధంగా సహకరించవలసిందిగా, కోరుతున్నామన్నారు.



# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ఆళ్ల పల్లి, జూన్ 29 (మనం న్యూస్) :** వ్యవసాయ పనులకు అడ్డొస్తుందని చెట్టు తొలగిస్తున్న క్రమంలో చెట్టుకొమ్మ విరిగి మీద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సు రతీష్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో కూలిపోయిన భారీ వృక్షం వ్యవసాయ పనులకు అడ్డు వస్తుండడంతో దానిని తొలగించడానికి ఆళ్లపల్లి గ్రామానికి చెందిన కార్పెంటర్ పనిచేసే కాలం వెంకన్న సహాయంతో తొలగించే క్రమంలో చెట్టుకొమ్మ విరిగిపడి కాలం వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడని మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి శివ పరీక్షలకు మృతదేహాన్ని తరలించడం జరిగిందని తెలిపారు.



# సింగరేణి జిఎం ఆఫీస్ లో స్వచ్ఛతా పఖ్వాడ

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియాలో - స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంలో భాగముగా సింగరేణి వ్యాప్తంగా ఈనెల అనగా ఈ నెల 16 నుండి 30 వరకు వివిధ స్వచ్ఛత కార్యక్రమములు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా గురువారం కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జిఎం బి.రవీందర్ హాజరయ్యి స్వచ్ఛతా యొక్క ఆవశ్యకతను తెలియజేశారు, మరియు మొక్కలు నాటడం వలన కలుగు ప్రయోజనమును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జిఎం బి.రవీందర్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏజీఎం(ఈ అండ్ ఎం), వై.రఘురామిరెడ్డి, ఏజీఎం(పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, డీజీఎం (ఫైనాన్స్), టి.రాజశేఖర్, డీజీఎం (సర్వే) ఎస్.సదానందం, డీజిఎం(ఐడి) ఎన్.యోహాన్, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, సీనియర్ పి ఓ లు ఎం మురళి, జి.సుధాకర్, సేవ కొ ఆర్డినేటర్ సాగర్, జిఎం ఆఫీస్ మహిళా సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు



# ఉద్యోగవిరమణ పొందుతున్న జియంలకు సన్మానం




**ఇల్లందు, జూన్ 29(మనం న్యూస్):** కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి.యం(పర్సనల్) జి.యం(సర్వే) గా పనిచేస్తూ ఈ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్న కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి లను గురువారం ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం లో జి.యం. జాన్ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం(పర్సనల్) జీవి.మోహనరావు, డిజియం(ఫైనాన్స్) వెంకట రామచంద్ర, (డి.వై.జి.యం) కే.విజయ్ భాస్కర్, డిజియం(వర్క్ షాప్) విజయ శేకర్ బాబు, యస్.ఇ(పర్ చేజ్) దిలీప్ కుమార్, యస్.ఇ(సివిల్) రవికుమార్, ఏరియా సర్వే ఆఫీసర్ బాలాజీ నాయుడు, ధనుంజయ రెడ్డి (పర్యావరణ అధికారి), ఆర్.సుధాకర్ (ఐ.టి మేనేజర్), ఇతరఅధికారులుపాల్గొన్నారు..



**ఉద్యోగులకు టెర్మినల్ బెనిఫిట్స్ అందజేత**

ఇల్లందు సింగరేణి సంస్థలో మూడు దశాబ్దాల కాలం విధులు నిర్వహించి ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న నాగమణికి తన ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సినటువంటి బెనిఫిట్స్ గ్రాట్యూవిటి, సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ ఆర్డర్ ఎఫ్.బి.ఐ.ఎస్ మొత్తం ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో పని చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ రోజునే వారికి రావాల్సినటువంటి బెనిఫిట్స్ అందేలా కృషి చేసినటువంటి పర్సనల్ విభాగ అధికారులకు ఉద్యోగులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడుపి.శ్రీనివాసు, డిజియం(పర్సనల్) జీవి.మోహనరావు, యస్.ఇ(సివిల్) రవికుమార్, వెంకటేశం(ఇ.ఇ సివిల్), సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు రంగనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అధికారులకు పదోన్నతులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 29 (మనంప్రతినిధి):** సింగరేణి సంస్థలో ఏజీఎంలుగా ఉన్న ముగ్గురు అధికారులకు పదోన్నతులు లభించాయి. కార్పొరేట్ సెక్యూరిటీ విభాగంలో ఏటీఎం పర్సనల్ గా ఉన్న బి హనుమంతరావు కు జిఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పిఎం) గాను, కార్పొరేట్ ఈ ఈ అండ్ సి ఎస్ ఆర్ విభాగంలో ఏటీఎం పర్సనల్గా ఉన్న బిఆర్ దీక్షితులకు జిఎం (సెక్యూరిటీ) కార్పొరేట్ గాను, ఐ ఆర్ వింగ్ కార్పొరేట్ విభాగంలో ఏజీఎం పర్సనల్గా ఉన్న కవితా నాయుడుకు చీఫ్ (ఈ ఈ అండ్ సి ఎస్ ఆర్) కార్పొరేట్ గాను పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన ఈ అధికారులు జూలై 1 నుండి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా, ఏ కుమార్ రెడ్డి జిఎం (పర్సనల్), చిత్తరంజన్ కుమార్ జీఎం (పర్సనల్)లు నేడు పదవి విరమణ చేయనున్నారు.

# తెలంగాణ జన గర్జన సభను జయప్రదం చేయండి



**కరకగూడెం, జూన్ 29(మనం న్యూస్):** జులై రెండవ తేదీన ఖమ్మంలో జరిగే తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే జన గర్జనను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అలాగే ఈ సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,టి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు నాగబండి. వెంకటేశ్వర్లు, యువజన నాయకులు కునుకుసోత్ సాగర్ పాల్గొన్నారు.

# 2న భట్టి విక్రమార్క పాదయాత్ర ముంగి ముగింపు సభ



**ఇల్లందు జూన్ 29 (మనం న్యూస్):** జులై రెండున ఖమ్మంలో జరగనున్న సి ఎల్ పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభకు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గగులోత్ రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి రేణుక చౌదరి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ రాష్ట్ర జాతీయ నాయకులు పాల్గొననున్నారని వీరితో పాటు అదేరోజు ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీలో జాతీయ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని వారు తెలిపారు. తెలంగాణ గర్జన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు మేధావులు రాజకీయ వేత్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని గాన గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 3,016నిరుద్యోగ భృతి, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, అర్హత గల విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూ టీ ఇవ్వనున్నట్లు రవి పేర్కొన్నారు . కంట్రోల్ షాప్ లో కూడా తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను అందించనున్నామని వివరించారు, పోడు భూముల రైతులకు పట్టాలతో పాటు కౌలుదారులకు 1200 రూపాయలు చెల్లించనున్నామని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలు అయితే హామీలు ఇచ్చి వదిలిపెట్టిందో వాటన్నింటినీ మేము పూర్తి చేస్తామని ప్రజల సహకారంతో ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు వివరించారు. ముఖ్యంగా ప్రజలు సభ ప్రాంగణానికి చేరుకోవటానికి అన్ని ఏరియాలలో వాహనాలు సిద్ధంగా ఉంటాయని వారు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు బి.గోపాల్, బాణాల శ్రీనివాస్. పసిక తిరుమల్. ధరావత్ కృష్ణ ,అరవింద స్వామి,రవి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కమల, వరలక్ష్మి, వందన,పాల్గొన్నారు..

# ఇల్లందుపై సిఎంది సవతి తల్లి ప్రేమ



**ఇల్లందు జూన్ 29 (మనం న్యూస్):** ఇల్లందు జిల్లా చేయడంలో సవతి తల్లి ప్రేమ చూపుతున్నాడని ఇల్లందు అఖిలపక్షం నాయకులు విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2016 జిల్లాల పునర్విభజనలో ఇల్లందు ను సింగరేణి జిల్లా చేయాలని అనేక ఉద్యమాలు జరిగాయి. ఐనా ఇల్లందును జిల్లా కాదు కదా కనీసం రెవెన్యూ డివిజన్, కొత్త మండలాలు చేయకుండా పక్కనే ఉన్నటువంటి గుండాల మండలంలోని ఆళ్లపల్లిని మండలంగా చేసి ఇల్లందుకన్నా చిన్న ప్రాంతాలైన మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, వికారాబాద్, తదితర మండలాలను జిల్లాలుగా చేశారని తెలిపారు. నాటినుండి నేటి వరకు ఇల్లందును రెవెన్యూ డివిజన్ చేయాలని ఇల్లందు లో కొమరారం, సుదిమల్ల లను కొత్త మండలాలుగా, టేకులపల్లి మండలంలోని బోడును కొత్త మండలంగా చేయాలని అనేక ఉద్యమాలు చేసి మంత్రులకు ఎంపీలకు ఎమ్మెల్యేలకు, ఎంఎల్సీ లకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇల్లందు మీద జాలి కలగడం లేదని ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొత్త మండలాల సాధన కమిటీ చైర్మన్ ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, కన్వీనర్ అబ్దుల్ నబీ లు వాపోయారు. ఉన్న హైదరాబాదులో ఒక రెవెన్యూ డివిజన్ ని నేడు భూపాలపల్లి జిల్లాలో కొత్తపల్లి గొరి ని, రంగారెడ్డి జిల్లాలో తొమ్మిది గ్రామాలతో ఇర్విన్ లను కొత్త మండలాలగా ప్రకటించారు. అత్యంత వెనుకబడిన గిరిజన నియోజక వర్గం పై చిన్న చూపు ఏల అని అన్నారు. ఈ విషయమై రేపు కొత్తగూడెంలో పోడు భూముల పట్టాల పంపిణీ కి వస్తున్నటువంటి మంత్రులను కలసి వినతి పత్రం ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. జేఏసీ నాయకులతో పాటు ఇల్లందు జిల్లా చేయాలని ఆశావాదులు తదితరులు పాల్గొన్నారు..

# చాప కింద నీరులా బిజెపి

## 80 సీట్లతో తెలంగాణలో అధికారం ఖాయం: బీపీ నాయక్



**వైరా రూరల్, జూన్ 29(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కోసూరి గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన బూత్ సమ్మేళనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్, అల్పకాలిక్ విస్తారక్ చిత్ర పాపారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఏడు రోజులకు బూత్ సమ్మేళనాల ఏర్పాట్లను పని విభజనను, చేపట్టాల్సిన కార్యక్రమాలను కాలక్రమమైన పట్టిక ను చర్చించి రూపొందించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చాపకింద నీరులా, నివురుగప్పిన నిప్పులా ఉందని. మీడియాలో బిజెపిపై జరుగుతున్న దుష్ప్రచారం బిజెపిని ఎలాగైనా కట్టడి చేయాలని చేస్తున్న బీఆర్ఎస్ కాంగ్రెస్ ల కుట్రని తేల్చి చెప్పేసారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క బూత్ బాగా బలపడిందని సర్వేలకు అందని విధంగా ఓటింగ్ జరగబోతుందని బిజెపికి 80 సీట్లు కచ్చితంగా సాధించి అధికారాన్ని చేపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైరా రూరల్ మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, మండల అల్పకాలిక్ విస్తారక్ చిత్ర పాపారావు, ప్రధాన కార్యదర్శిలు దోసపాటి కళ్యాణ్, గుత్తా నాగేంద్రబాబు, బూత్ అధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ, అర్జున్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి చుక్కమ్మకు మువ్వా, కొండూరు నివాళి



**తల్లాడ జూన్ 29 ,(మనం న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆమె దశ దినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరు సుధాకర్ హాజరయ్యారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

# పెట్టుబడిదారుల ఆస్తులు గణనీయంగా పెరుగుతున్నాయి

## పేదవారు నిరుపేదలుగా మారుతున్నారు : ఎం.సుబ్బారావు



**తల్లాడ జూన్ 29,( మనం న్యూస్):**పెట్టుబడిదారుల ఆస్తులు గణనీయంగాపెరుగుతున్నాయి పేదవారు నిరుపేదలుగా మారుతున్నారు, ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు అన్నారుతల్లాడ దొడ్డ కృష్ణయ్య భవన్లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు గురువారం నిర్వహించారు ఈ శిక్షణా తరగతులకు మండల మాజీ కార్యదర్శి శీలంసత్యనారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు, పార్టీ కార్యక్రమం నిర్మాణం అనే అంశంపై పొన్నం వెంకటేశ్వరరావు బోధించారు బిజెపి ఆర్థిక విధానాలు ప్రజలపై వాటి ప్రభావం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు బోధించారు,ఒక్క శాతం ఉన్న పెట్టుబడిదారుల వద్ద 73% సంపద ఉందన్నారు, వంద రూపాయల వస్తువును 500 కు మనం కొనుగోలు చేస్తూ పరోక్షంగా పెట్టుబడిదారులకు లాభాలు ఇస్తున్నామన్నారు, ఇందుకు కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనన్నారు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూరేలా పథకాలు రూపొందిస్తున్నారన్నారు 23 రూపాయల పెట్రోల్ను వంద రూపాయలు పెట్టి కొనాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, ప్రభుత్వ పథకాలు భూస్వాముల శ్రేయస్సు కోసమేనని ధరణి వల్ల భూస్వాములే లబ్ధి పొందుతున్నారని ఉదాహరణగా చెప్పారు,భారతదేశంలో ఏ ప్రభుత్వం వచ్చినా పెట్టుబడిదారులకే లాభం చేకూరుతుందని రాజ్యాంగంలో మార్పులు రావాలన్నారు, ఇందుకు ఉదాహరణగా చైనా వియత్నాం క్యూబా శ్రామిక వర్గాల ప్రభుత్వాలున్నారు, జవహర్లాల్ నెహ్రూ రష్యా నుండి పెట్టుబడులు తెచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారని దాని ఫలితాలనే ప్రస్తుతం మనం జిడిపి 14% పొందటానికి కారణం అన్నారు, అమెరికాలో పరిశ్రమలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయన్నారు, ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవాలంటే ప్రభుత్వ రంగ సంస్థలు భూతం ఇస్తాయన్నారు విశాఖ ఉక్కు పరిశ్రమ 6000కోట్లతో ఏర్పాటు చేశారని అదేవిధంగా బిఎస్ఎన్ఎల్ భిలాయ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థ లునెల కోల్పడం ద్వారా, 69% ఉద్యోగాలు ప్రభుత్వ రంగ సంస్థలలోనే వచ్చాయన్నారు ప్రైవేట్ రంగంలో 29% ఉద్యోగాలు ఉన్నాయన్న మూడు సంవత్సరాల్లో డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొందారున్నారు,పార్టీ కార్యక్రమం నిర్మాణంపొన్నం వెంకటేశ్వరరావు,వర్గ పోరు ద్వారా మానవ అభివృద్ధి సాధ్యమని జనతా ప్రజాస్వామ్య విప్లవం అవసరమన్నారు, సమాజంలో రెండు వర్గాలు ఉంటాయని ఒకటి దోపిడీకి గురయ్యే వారు, దోపిడీ చేసేవారు ఉంటారని దోపిడీకి గురైన వారికి అండగా నిలిచి ఎక్కడైనా శ్రామిక వర్గాల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రామిక వర్గాల హక్కుల కోసం పోరాటాలు సాగిస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అన్నారు, కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, మాదినేని రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు తాత భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, కల్లూరు కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య, నన్నేసాహెబ్, సేలం పకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు,

### భట్టి పాదయాత్ర ముగింపు సభకు

# భారీగా తరలి వెళ్ళాలి

### మధిరలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ
### ర్యాలీని జెండా ఓటు ప్రారంభించిన మల్లు నందిని
### ర్యాలీలో పాల్గొన్న యువనేత సూర్య విక్రమ్ ఆదిత్య



**మధిర, జూన్ 29(మనం న్యూస్) :** ఖమ్మంలో జులై 2న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని కోరారు. గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భట్టి విక్రమార్క కుమారుడు మల్లు విక్రమాదిత్య పాల్గొని యూత్ కాంగ్రెస్లో ఉత్సాహాన్ని నింపారు మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన మోటార్ సైకిల్ ర్యాలీని అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్, నందిగామ క్రాస్ రోడ్డు, రాయపట్నం సెంటర్, మెయిన్ రోడ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, వైయస్సార్ చౌరస్తా, ఆర్వీ కాంప్లెక్స్ మీదుగా జిలుగుమాడు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మల్లు నందిని, సూర్య విక్రమ్ ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మల్లు భట్టి విక్రమార్కతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రారా బాలరాజు కోన ధని కుమార్, పారుపల్లి విజయకుమార్, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, నిడమానూరి వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాయి చందు కు నివాళులర్పించిన రూరల్ నాయకులు



**ఖమ్మం రూరల్ జూన్ 29 (మనం న్యూస్):** రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ సాయి చంద్ ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడం జరిగినది వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఖమ్మం రూల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ శ్రీమతి బెల్లం ఉమా సూడా డైరెక్టర్ సంజీవరెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పేరం వెంకటేశ్వర్లు మండల రైతు సమన్వయకర్త అక్కనపల్లి వెంకన్న ఎదులాపురం పిఎసియస్ చైర్మన్ జరపుల లక్ష్మణ్ నాయక్ మారెమ్మ తల్లి చైర్మన్ మట్టా వెంకటేశ్వరావు మండల అధ్యక్షుడు బెల్లం వేణు బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం కృష్ణ రావు , చుంచు నారాయణ ,కొమరబత్తిని మురళి సతీష్ బట్ట పోతుల సతీష్,తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు



**తిరుమలాయపాలెం, జూన్ 30 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఈద్-అల్-అదా (బక్రీద్) వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. పండుగ సందర్భంగా దమ్మాయిగూడెం కాకరవాయి, జింకలగూడెం, సుబ్లేడు,బీరోలు,పిండిప్రోలు సుబ్లేడు వివిధ గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన ఈద్గాలు, మసీదులు వెలుగు జిలుగులతో ముస్తాబ్ చేశారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ..త్యాగాలకు మారు పేరుగా ఈ పర్వ దినాన్ని ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ వేడుకలు ప్రజల మధ్య శాంతి సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. త్యాగానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ పండుగ సమాజంలోని వివిధ వర్గాల మధ్య జాలి, దయ, కరుణ అనే స్ఫూర్తిని నింపుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# బక్రీద్ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు షకిల్ పాషా



**తిరుమలాయపాలెం జూన్ 29 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం ప్రజల ఓట్లను రాజకీయ లబ్ధి కోసమే వినియోగించుకుంటున్నారు. 75 స్వతంత్ర భారతంలో ఆనాటి నుండి నేటి వరకు ముస్లిం ప్రజలను పాలక ప్రభుత్వాలు మోసం చేసుకుంటూ వస్తున్నాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ముస్లిం కావలసిన హక్కులను రిజర్వేషన్ ప్రాతిపదికన రావాల్సిన సీట్లను పొందుపరిచారని 2014 19 ఎలక్షన్లో ముస్లిం ఓట్ల సీట్లతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలకు రిజర్వేషన్ తో పాటు ముస్లిం కమిషన్ ఏర్పాటు చేస్తానని మోసం చేశారని 2024 ఎలక్షన్లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముస్లిం ఓట్ల సీట్ల తోని ఇప్పటికైనా ముస్లింలను గౌరవించాలని కోరారు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులవర్తులకు రాయితీపై లక్ష రూపాయల రుణాన్ని ఇస్తున్న సందర్భంగా బీసీ కులవర్తులలో ప్రతి వృత్తిలో ముస్లిం సోదరులు ఉన్నారని వారికి వర్తింపజేయాలని తిరుమలాయపాలెం మలిదశ ఉద్యమ నాయకుడు షటిల్ పాషా కోరారు. షేక్ మీరా షేక్ తాజుద్దీన్ నాగుల్ మేర మదర్ హుస్సేన్ షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు

# తొలి ఏకాదశి సంబరాలలో ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి జూన్ 29(మనం న్యూస్) :** తొలి ఏకాదశి సందర్భంగా పేలాల పిండి ప్రసాదాన్ని సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం ప్రజలకు, నాయకులకు అందించి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, మల్లూరు అంకమ్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**సత్తుపల్లి జూన్ 29(మనం న్యూస్) :** నిరుపేద విద్యార్థులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. వారికి అవసరమైన నోటు పుస్తకాలను వితరణగా అందించారు. సత్తుపల్లి పట్టణ పరిధిలో రాజీవ్ నగర్ కాలనీలో కొంతమంది విద్యార్థులకు తండ్రులు లేరు. వీరి తల్లులు చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు నోటు పుస్తకాలు కొనుగోలు చేసేంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సుధారాణి ఆ విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు చేయూతనివ్వడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఈ విద్యార్థులకు తాను స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు ఇచ్చానని వివరించారు. నోటు పుస్తకాలు అందజేసిన సుధారాణి ఈ సందర్భంగా ఆ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ



**తిరుమలాయపాలెం, జూన్ 29 (మనం న్యూస్) :** తెలంగాణ పార్టీ నుంచి బయటికి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరతారని విషయానికి ఎట్టకేలకు తెరపడింది ఢిల్లీ కేంద్రంగా జరిగిన రాహుల్ గాంధీ భేటీలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం జులై 2న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు రాహుల్ గాంధీ రావటంతో కాంగ్రెస్ పార్టీలోకి వివిధ రాజకీయ పార్టీల నాయకులు గతంలో కాంగ్రెస్ లో పనిచేసిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం అధికార బీఆర్ఎస్ పార్టీలో కొంత గందరగోళం ఏర్పడింది ఇప్పటివరకు బియర్స్ ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుండి సుమారు తొమ్మిది సంవత్సరాలు పొడుస్తున్నప్పటికీ ఇంతవరకు ముఖ్యమంత్రి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవే లేదని విమర్శించారు ప్రజల కోరికలు నెరవేరుస్తారని ఆశిస్తున్నామని కోరారు జులై రెండవ తేదీన ఖమ్మం నగరంలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తిరుమలాయపాలెం నుండి భారీ జన సమీకరణకు గురువారం మండల పరిధిలోని దమ్మాయిగూడెం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి పనిచేసే వివిధ కారణాల రీత్యా అధికార పార్టీలను అధికార పార్టీలోకి వెళ్లిన నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు జులై 2న ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు మండలంలోని 40 గ్రామపంచాయతీలు శివారు గ్రామాల్లో కలిపి 36 గ్రామాల మొత్తం 76 గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా ఆటోల్లో మోటార్ సైకిల్ ట్రాక్టర్ లో భారీ సంఖ్యలో జన సమీకరణకు సన్నాహాలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు చావశి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ ప్రముఖ న్యాయవాది వీరకుమార్ ఉన్నం రాజా బత్తుల రమేష్ సర్పంచులు గడ్డి కొప్పుల రాజు నల్లబెల్లి లింగయ్య ఎంపీటీసీలు గొల్ల రేణుక లింగయ్య మాజీ సర్పంచ్ ఇస్లావత్ పంతులు నాయక్ పోట్ల కిరణ్ గూడూరు ఉపేందర్ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కెసియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటిపై సర్వత్రా చర్చ

(మొదటి పేజీ తరువాయి)

జనసమీకరణ ఏర్పాట్లలో ఆయన తలమునకలై ఉన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావ సభ కంటే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జన గర్జన సభ నిర్వహించేందుకు పావులు కదుపుతున్నారు. ఈ మేరకు చాలెంజ్ కూడా చేశారు. ఇదే నేపథ్యంలో రాబోయే కాలంలో పొంగులేటి వైఖరిపై బహిరంగంగానే చర్చ జరుగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది స్థానాల్లో ఎంతమందికి సీట్లు ఇప్పించుకుంటాడనేది చర్చలో ఒక భాగం. మధిర, భద్రాచలంలో ఇద్దరు సిట్టింగ్ ఎంఎల్ఏలు ఉన్నారు. అవిగాకుండా మిగతా 8 స్థానాల్లో ఖమ్మం, కొత్తగూడెం సీట్లకు ఆయన తరుపున అభ్యర్థులను ప్రకటించలేదు. మధిర, భద్రాచలంలో అభ్యర్థులను ప్రకటించినా వారికి అవకాశం లేదు. సత్తుపల్లి, వైరా, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. వీరిలో ఇల్లందు కోరం కనకయ్య, సత్తుపల్లిలో కొండూరు సుధాకర్‌కి మాత్రం టికెట్ వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. వైరా, అశ్వారావుపేట, పినపాక స్థానాలకు కష్టమేనని తెలుస్తోంది. ఇప్పటికే వైరాలో కాంగ్రెస్ నుండి ముగ్గురు టికెట్లు ఆశించి కొంతకాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతున్నారు. వీరిని కాదని పొంగులేటి మనిషికి ఇస్తారా లేదా వేచి చూడాల్సిందే. అశ్వారావుపేటలో టికెట్ ఆశించి మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను కాదని పొంగులేటి మనిషి జారె ఆదినారాయణకు ఇస్తారా లేక ప్రత్యామ్నాయం చూస్తారా అన్నది సందేహాత్మకమైన ప్రశ్న. సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటిస్తున్నా ఖమ్మం జిల్లాలో మాత్రం పొంగులేటి అనుచరులకే ఎక్కువ అవకాశాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జూలై 2న జరిగే తెలంగాణ జన గర్జన సభకు ఎంతమందిని తరలిస్తారనేది దానిపై చాలా మంది నాయకుల భవితవ్యం ఆధారపడనుంది.

### పొంగులేటి పెద్ద దిక్కవుతారా...?

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఎవ్వరూ లేరు. రేణుకా, భట్టి గ్రూపులుగా ఆ పార్టీ విడిపోయి ఉంది. రేణుకా చౌదరి చుట్టపుచూపుగా వస్తారనే విమర్శలు ఉన్నాయి. సిఎల్‌పి నేత గా ఉన్న భట్టి రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉంటూ అడపా దడపా మధిరకు వచ్చి పోతుంటారు. మిగతా నియోజకవర్గాల్లో ఆ పార్టీకి ఇన్‌చార్జిలే దిక్కు. ఈ నేపథ్యంలో కింది స్థాయి కార్యకర్తలు చాలా సఫర్ అవుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పొంగులేటి చేరిక కార్యకర్తలకు ఊతమిచ్చే పరిస్థితిని తీసుకొస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఖమ్మం నగరంలో చాలా మంది నాయకులు పొంగులేటి చుట్టూ తిరుగడం ప్రారంభించారు. ఇది ఉమ్మడి జిల్లాకు పాకే అవకాశముంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం పొంగులేటికి సానుకూలమైన అంశం. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా పొంగులేటి మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ని స్తానాలు గెలిపించుకుంటారనేది దానిపై ఈ విషయం ఇంకా స్పష్టతనిచ్చే అవకాశముంది.

## పోడు పట్టాల పంపిణీకి...

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల నుండి లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. పోడు పట్టాలు పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. పోడు పట్టాలు తీసుకోనున్న లబ్ధిదారులను గ్రామ స్థాయి నుండి మొబలైజ్ చేయాలని చెప్పారు. లబ్ధిదారులు తరలించేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపిఓలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుండి పోడు పట్టాలు తీసుకోనున్న లబ్ధిదారులను మొబలైజ్ చేయాలని చెప్పారు. ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు,ఎంపిపిలు కార్యదర్శులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పి సీఈఓకు సూచించారు. ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని ఉద్యాన అధికారికి సూచించారు. పట్టాలు జారీలో క్రమ పద్ధతి పాటించాలని, రద్దీ లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హాలులో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోడు పట్టా పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. లబ్ధిదారులు క్యూ పాటించేందుకు వీలుగా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు నియోజక వర్గాల వారిగా మండలాల కౌంటర్లు, సైనేజీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో పట్టాలు తీసుకోనున్న లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. భోజనాల వద్ద రద్దీ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. ఐడిఓసి కార్యాలయంలో హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని ర.భ. అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, జడ్పి సీఈఓ విద్యాలత, డిపిఓ రమాకాంత్, డిసిఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డిఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, పాల్వంచ తహసీల్దార్ రంగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్ మృతి తీరనిలోటు

## సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి జూన్ 29(మనం న్యూస్) :** తన పాట మాటలతో తెలంగాణ ఉద్యమాన్ని పదునెక్కించిన తెలంగాణ ఉద్యమ గాయకుడు మిత్రుడు సాయి చంద్ మృతి పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలిపారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా కొనసాగుతూ తెలంగాణ పునర్నిర్మాణంలో సైతం ప్రజలను చైతన్యపరుస్తున్న సాయిచంద్ మరణం వార్త నమ్మలేకపోతున్నాను. తెలంగాణ ఒక గొప్ప గొంతుకను కోల్పోయింది. ఉద్యమంలో యువకుడిగా గాయకుడిగా అలాగే , పునర్నిర్మాణంలో సైతం సాయిది విస్మరించలేని పాత్ర. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు....

# గ్రూప్ 4 పరీక్షకు అదనపు బస్సులు

## సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజలక్ష్మి

**సత్తుపల్లి జూన్ 29(మనం న్యూస్) :** జూలై 1 శనివారంనిర్వహించే గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 4:30 గంటల నుండి అదనపు బస్సులు సత్తుపల్లి నుండి ఖమ్మం కు ఖమ్మం నుండి సత్తుపల్లికి అభ్యర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి, కల్లూరు, వైరా, ఖమ్మంలలో పరీక్ష కేంద్రాలలో జరిగే పరీక్షకు అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. అదేవిధంగా పరీక్ష అయిపోయిన తర్వాత సాయంత్రం ఐదు గంటల నుండి అభ్యర్థులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి వారి గమ్యస్థానాలు చేరుకునేందుకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.,....

# సాయి చందు కు నివాళులు



**తిరుమలాయపాలెం జూన్ 29 (మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా గాయకుడు తన ఆట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూత లూగించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మాల జాతి ముద్దుబిడ్డ వేద సాయిచంద్ గుండెపోటుతో అకాల మరణం చెందినారు ఒక గొప్ప కళాకారుల్ని అంబేద్కర్ వారిని ఈ రాష్ట్రం కోల్పోయింది చిన్న వయసులోనే ఆయన మరణించడం బహుజన ఉద్యమానికి దళిత ఉద్యమానికి తీరని లోటు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయనకు గోపోజు రమేష్ బాబు జి చెన్నయ్య బూరుగుల వెంకటేశ్వర్లు శ్రీధర్ రావు కొండ రాజలింగం నాగరాజు తదితరులు నివాళులర్పించారు.

# నేలకొండపల్లిలో విజయమ్మ విస్తృత పర్యటన

## బాధిత కుటుంబాలకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, జూన్ 29(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ గురువారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం, ఆరేగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, మోటాపురం, శంకరగిరితండా, చెన్నారం, మంద్రాజుపల్లి, బోదులబండ, తిరుమలాపురం, పైనంపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి, మంగాపురం తండా గ్రామాలలో పర్యటన కొనసాగించారు. ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలతో బాధపడుతున్న ప్రతి కుటుంబాన్ని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదుకుంటారని ఎవరూ అధైర్యపడవద్దన్నారు. అనంతరం మూటపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బెల్లం పుల్లయ్య మనవడి అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నాయకులు నంబూరి సత్యనారాయణ, వజ్జ శ్రీనివాసరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**తొర్రూరు జూన్ 29 (మనం న్యూస్):** మండలంలోని నాంచారి మడూరు గ్రామంలోని స్థానిక రెడ్డి గార్డెన్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని ముఖ్య నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ జులై 2న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సమక్షంలో చేరబోతున్నట్లు పేర్కొంటూ జరిగే ఈ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మరియు ప్రజలను కనీసం 35 వేల మందిని తరలించాలని నాయకులకు పిలుపునిస్తూ ఈసభ తెలంగాణ దశ దిశను మార్చే సభ అని తెలుపుతూ ఈ సభ ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందని పాలకుర్తిలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అట్టి సమస్యలను తీరుస్తూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధైర్యంగా ఉంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని గతంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరుతూ ఖమ్మం



సభకు అందరూ తరలి వెళ్లేందుకు సంసిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్,పాలకుర్తి బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మాజీ బ్లాక్ అధ్యక్షుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,తొర్రూర్ మండలాధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి,చెవిటి సధాకర్,రాయపర్తి మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమార్,కొడకండ్ల మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్, తొర్రూర్ మున్సిపాలిటీ ఒకటవ కౌన్సిలర్ భూసాని రాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిత్తలురిశ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, మేకల కుమార్, తూనం శ్రావణ్, మిత్తింటి హరీష్, సమ్మయ్య,మల్లారెడ్డి, సోమనర్సయ్య, గిరి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ మరియు ౹ఖిఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**తొర్రూరు, జూన్ 29 (మనం న్యూస్):**తొర్రూర్ : డివిజన్ కేంద్రంలోని తొలి ఏకాదశి వేడుకలు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తిరిగి రాత్రిపూట మహిళలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు అని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంత్ చార్యులు చెప్పారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొనిఆయన మాట్లాడుతూ సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశులు (ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి , శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి.) ఏదో ఒక ప్రత్యేకత సంతరించుకుంటాయ ని తెలిపారు.ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు , ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు అని,ఈ పదకొండు ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశి అన్నారు.ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశిగా) జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి , ప్రధమ ఏకాదశి, హరివాసరం, అని కూడా అంటారు. ఈ రోజు నుంచీ శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని శయన ఏకాదశి అని కూడా అంటారన్నా రు .నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే , ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు , సూర్య చంద్రులు , గ్రహాలు పరస్పర సంబంధాన్నీ



, వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు ( సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు , ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది). అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌతుందని, ఈరోజు నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు చాతుర్మాస్య వ్రతం అవలంబిస్తారు అని చెప్పారు.విష్ణుచిత్తుల వారి తిరు నక్షత్ర వేడుకలుఉదయం వికాస తరంగిణి సభ్యులచే విష్ణుచిత్తుల వారి తిరు నక్షత్ర వేడుకలను రాత్రి తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీమద్ భగవద్గీత పారాయణ, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్రనామార్చన పూజాధి కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగం చేశారు భక్తులు, మంజుల ప్రసూన రేణుక శోభ అనుపమ విజయలక్ష్మి శశికళ గీతా రాణి అన్నపూర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు

# సాయి చందు మరణం బహుజనులకు తీరని నష్టం

**ఖమ్మం, జూన్ 29(మనం న్యూస్):** గురువారం ఉదయం తీవ్రమైన గుండె నొప్పితో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ అయిన సాయి చంద్ అకాల మరణానికి చింతిస్తున్నామని, ఆయన మరణం కవులకు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి, బహుజనులకు తీరని నష్టం బహుజన జెఏసి నాయకలు పేర్కొన్నారు. సాయి చందు ధూమ్ దాం కళారూపంలో ఆట, మాట, పాటలతో చైతన్య పరిచి తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిని ఏర్పరచుకొని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తన కళారూపాలతో ప్రజానీకాన్ని పునర్నిర్మాణంలో కూడా తన వంతు పాత్రను చాలా చక్కగా



పోషించారని తెలిపారు. సాయి చందు చిత్రపటానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతెడి వీరభద్రయ్య, కో కన్వీనర్ వల్లపు సోమరాజ్ సుదర్శన్, గొట్టిముక్కల శ్రీను, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కామా ప్రభాకర్, జిల్లా నాయకులు మన గుమ్మడి రామకృష్ణ,చింతపల్లి వెంకటేశ్వర్లు, గాదరి బాబు, బీసీ నాయకులు పడగల నాగేశ్వరరావు, వీరబాబు, వినుకొండ నరసింహారావు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## మనం మహబూబాబాద్

# ప్రకృతి విపత్తుల రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ గా రావుల రవిచందర్ రెడ్డి నియామకం

**కేసముద్రం జూన్ 29 (మనం న్యూస్ ) :** జూన్ 28న హైదరాబాద్ లో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశంలో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర విపత్తుల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా ఐఏఎస్ తెలియజేసినారు. నా నియమాకానికి సహకరించిన ,సేవకు గుర్తించిన రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ,జిల్లా చైర్మన్ వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు. పేదలకు సహాయం చేయడమే మార్గంగా, రక్తదానమే ప్రాణాదానం, మానవసేవే మాధవసేవ, అంటూ గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయిలో చేసిన సేవలకు గుర్తింపు కలగడం పేదలకు సేవ చేయడమే ముఖ్య కారణమని ఆయన తెలియ జేశారు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క క్షేమం కోసం కృషి చేస్తున్న మా గ్రామ ప్రజా సేవకునికి కృతజ్ఞతలు అని గ్రామస్తులు తెలియజేశారు.



# గంజాయి అమ్ముతుండగా పట్టుబడిన ఇద్దరు

**తొర్రూర్ జూన్ 29 (మనం న్యూస్):** తొర్రూర్ సీఐ స త్ య నా రా య్ ణ మాట్లాడుతూ ఈరోజు అమ్మాపురం రోడ్ నందు కిరాణా మార్చంట్ ఫంక్షన్ హాల్ వద్ద తొర్రురు ఎస్సై గండ్రాతి సతీష్ తన సిబ్బంది తో వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై వస్తు పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని పరిశీలించగా వారి దగ్గర వున్నా పాకెట్స్ లో ఎండు గంజాయి లభించి వారి పేర్లు శివరాత్రి అనిల్ , చార్ల గణేష్ తొర్రూర్ అని తెలిపి విచారణ లో ఇద్దరు విశాఖపట్నం జిల్లాలో గంజాయి కొనుకొని వచ్చి తొర్రూర్ నందు అమ్మడానికి వచ్చారు. వారి దగ్గర నుండి 4కేజీ ల ఎండు గంజాయి ఒక ద్విచక్ర వాహనం 60 వేల రూపాయిల విలువ గంజాయి స్వాధీనం చేసుకోడం జరిగింది. నిందితులు గంజాయి అమ్మగా వచ్చే డబ్బులతో జల్సాలు చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు.



# గ్రూప్ ఫోర్త్ ఎగ్జామ్స్ కి ప్రత్యేక బస్సులు... డిపో మేనేజర్ కే పరిమళ

**తొరూర్ జూన్ 29 (మనం న్యూస్):** శనివారం జరగబోయే గ్రూప్4 ఎగ్జామ్స్ కి ప్రత్యేక బస్సులు, హెల్ప్ లైన్ డెస్కులు తొర్రూర్ బస్టాండు మరియు మరిపెడ బస్టాండ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తొర్రూర్ డిపో మేనేజర్ తెలియజేశారు.

# ఘనంగా బక్రీద్, తొలి ఏకాదశి వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 29(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో ముస్లింలు బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా ని ర్ వ హి ం చా ర ు. గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని బోదులబండ గ్రామంలోని



ఈద్గా వద్ద పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు ఉదయాన్నే చేరుకుని నమాజ్ చేశారు. ఒకరినొకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హిందువులకు కూడా అత్యంత పవిత్రమైన తొలి ఏకాదశి కావడంతో ఉదయాన్నే భక్తులు స్థానిక ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి, బక్రీదు పండుగలు ఒకేరోజు రావడంతో గ్రామాలలో ముస్లింలు, హిందువులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.